ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -312 పేజీలు - 08 వెల - 06/- శనివారం15 ఫిబ్రవరి 2025

## సబ్ కమిటీ నివేదిక రాగానే
# బీసీరక్షణ చట్టం

బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు

అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం

బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):
బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు

మిగతాది 2లో...



అమెరికా, భారత్

## ద్వైపాక్షిక బంధం మరింత
# బలోపేతం

ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు

అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు

అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది

ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోదీ



వాషింగ్టన్,
ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):
అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

మిగతాది 2లో...



## 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి
# పీఎం కిసాన్ నిధులు

రైతులకు కేంద్రం శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్): రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపిందిమిగతాది 2లో...

## యువతిపై ప్రేమోన్మాది
# యాసిడ్ దాడి

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘటన

ని తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు

బాధితురాలికి మెరుగైన వైద్యం

ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్న మంత్రి నారా లోకేశ్

కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం..

బాధితురాలికి అండగా ఉంటామన్న మంత్రి లోకేశ్

2లో



## తిరుమలకి వచ్చే భక్తులకి
## రవాణా సౌకర్యంపై దృష్టిపెడతాం

పళనిలో మీడియాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

పళని శ్రీ అర్ములిగ దండాయుధ మురుగన్ స్వామి వారి సన్నిధిలో పవన్ కళ్యాణ్



ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):
జ్ఞానం సర్వసిరుల మూలం. విశ్వాన్ని చుట్టి వచ్చే విషయంలో తన సోదరుడు శ్రీ విఘ్నేశ్వరుడి చేతిలో ఓడి జ్ఞాన సంపన్నత కోసం ఆది దంపతుల ముద్దుల తనయుడు శ్రీ సుబ్రహ్మణ్యుడు భూమికి వచ్చారు. జ్ఞాన సముపార్జన కోసం వచ్చిన స్వామి పళని కొండపై వెలిశారు అని చెబుతారు. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమే పళని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం. దండాయుధపాణిగా, పళని స్వామిగా, మురుగన్ గా పిలుచుకునే శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి సేవలో ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు శుక్రవారం పాల్గొన్నారు. దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా షష్ఠ షణ్ముఖ క్షేత్రాల పర్యటనలో శుక్రవారం పళనిలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి దర్శనానికి విచ్చేశారు. అర్ములిగు దండాయుధపాణి స్వామి వారి క్షేత్రంలో, ఉచ్చ కాల పూజలో పాల్గొన్నారు. రోప్ వే ద్వారా ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు ఆయన కుమారుడు శ్రీ అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ ఆనంద్ సాయి క్షేత్రాన్ని దర్శించారు.

## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు...

వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లు

నామినేషన్ పద్ధతిలో అర్హత, నైపుణ్యం ఆధారంగా నియామకం

ఏడాది కాలానికి బ్రాండ్ అంబాసిడర్ల నియామకం



2లో

## టాటా గ్రూప్ చైర్మన్
## చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటీష్



ముంబై,ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్):
టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది.మిగతాది 2లో...

## రాజ్యాంగానికి తూట్లు
# పొడుస్తున్నారు

● వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్

● గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్

● తీవ్రంగా ఖండిస్తున్నట్టు ట్వీట్ చేసిన జగన్

● రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు.మిగతాది 2లో...

## సమగ్ర తెలంగాణ ఉద్యమం
# చరిత్ర రావాలి

ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా..

ఒక్కరే చేసినట్లు ప్రచారం

దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



2లో

# యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి

అన్నమయ్య ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్): ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఓ యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిపై జరిగిన ఈ దాడిని సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే బాధితురాలికి మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె ఫ్యామిలీకి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

అటు ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఆమె పట్ల అత్యంత పాశవికంగా వ్యవహరించిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి తెలిపారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ప్రేమ పేరుతో తమ కూతురును ఓ యువకుడు వేధిస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయం చేశారు. పెళ్లి చేసి పంపిస్తే కూతురు సంతోషంగా ఉంటుందని భావించారు. అయితే, ఆ యువకుడు పగతో తమ కూతురు జీవితాన్ని నాశనం చేస్తాడని ఊహించలేకపోయారు. ఏపీలోని అన్నమయ్య జిల్లా ప్యారంపల్లె గ్రామంలో ఓ యువతిపై ఘోరంగా అత్యాచారం జరిగింది. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా వేధిస్తున్న యువకుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత పాశవికంగా బాధితురాలి నోట్లో యాసిడ్ పోసి, తలపై కత్తితో పొడిచాడు. బాధతో అరుస్తున్నా కనికరించకుండా దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లె గ్రామానికి చెందిన యువతిని అమ్మచెరువు మిట్టకు చెందిన గణేష్ వేధింపులకు గురిచేశాడు. ప్రేమిస్తున్నాననంటూ వెంటపడుతుండేవాడు. ఈ విషయాన్ని ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. పెళ్లీడుకు వచ్చిన కూతురు అభాసుపాలవుతుందనే భయంతో తల్లిదండ్రులు ఆమెకు సంబంధం కుదిర్చి ఏప్రిల్ 29 న పెళ్లి నిశ్చయం చేశారు.ఈ విషయం తెలుసుకున్న గణేష్ ఆ యువతిపై కోపం పెంచుకున్నాడు. ఒంటరిగా వెళుతున్న సమయం చూసి యువతిపై దాడి చేశాడు. కత్తితో తలపై పొడిచి, నోట్లో యాసిడ్ పోశాడు. దారుణంగా అత్యాచారం చేసి పారిపోయాడు. యువతిని గమనించిన స్థానికులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలు చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

(మొదటి పేజి తరువాయి)
ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.

భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు

ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీరక్షణ చట్టం

(మొదటి పేజి తరువాయి)
. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెటటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ పక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జ్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014–19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014–19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

# కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో....

## 10వ తరగతి విద్యార్థినులపై శ్రద్ధ పెట్టండి... కేజీబీవీ ఉపాధ్యాయినులకు పలు సూచనలు చేసిన డీఈవో.,....



మహానంది, ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్): మహానంది మండలం తిమ్మాపురం కేజీబీవీని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం 7:30 కే కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే రాగి జావా , అల్పాహారం గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో పాటు అక్కడే ఆయన అల్పాహారం తీసుకున్నారు. వంటగది శుభ్రతను పరిశీలించారు.. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు.. డీఈఓ ఆకస్మిక తనిఖీలో పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు... అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు..



# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)
అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. “మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?” అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోనుకోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?” అని ప్రశ్నించారు. “చంద్రబాబు గారూ... ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు” అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

.(మొదటి పేజి తరువాయి) అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు...

రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు.

నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

# సమగ్ర తెలంగాణ ఉద్యమం చరిత్ర రావాలి

హైదరాబాద్,ఫిబ్రవరి 14,(రిపబ్లిక్ న్యూస్): తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు.. గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతాలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు రేవంత్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





మహానంది, ఫిబ్రవరి 14,రిపబ్లిక్ న్యూస్): మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ, అర్చకులు ముందుగా శ్రీ కామేశ్వరీ, మహానందీశ్వర ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

# మహానంది లో శ్రీనిధి ఎం డి పూజలు

మహానంది, ఫిబ్రవరి14,రిపబ్లిక్ న్యూస్): మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్ర శ్రీనిధి ఎం డి హరి ప్రసాద్ పూజలు నిర్వహించారు. శుక్రవారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయన కు టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు అభిషేకార్చనలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితులు నాగేశ్వర శర్మ వేదమంత్రోత్సరణ మధ్య కండువా కప్పి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.ఆయన వెంట ఏ జి ఎం లు ఉమామహేశ్వర రావు, నాగ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

## -ట్రాయ్ కాగ్ సభ్యులు బత్తుల సంజీవరాయుడు

**పాములపాడు , ఫిబ్రవరి 14 , రిపబ్లిక్ న్యూస్:** టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. బనగానపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు.
మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో



మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్ధవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మహమ్మద్ గౌస్, బిఎస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు, జెటిఓ , నంద్యాల జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు అమీర్ భాష , అడ్వకేట్ రఘురామిరెడ్డి , బ్రహ్మానంద ఆచారి, నార్ల ప్రకాశం , ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , బి ఆర్ నిర్మల ఫౌండేషన్ అధ్యక్షులు రాజరత్నం, ఎన్జీవో వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మన్ మీట్ లో పాల్గొన శాంతిరాం విద్యార్థులు



**పాణ్యం ఫిబ్రవరి,14,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:** మండలం లోని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో అటానమస్, మొదటి సంవత్సరం ఎం బి ఏ , విభాగం విద్యార్థులు, ఎమ్మిగనూరులోని సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన మన్మీట్లో పాల్గొన్నారు. ఎస్. ముబీనా బెస్ట్ మేనేజర్ ఈవెంట్లో మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, ఎ.జాహ్నవి, బి.హర్షిణి, సి.జయ సంకీర్తన హెచ్, ఆర్ఈవెంట్లో మొదటి బహుమతిని మరియు ఎ.తేజేశ్వర రెడ్డి, సి.మోహన్, ఎన్.రామ్ మోహన్ సాయి మార్కెటింగ్ ఈవెంట్లో మూడవ బహుమతిని గెలుచుకున్నారు.
ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ రకమైన ఈవెంట్లలో పాల్గొనడం వల్ల ఆచరణాత్మక ధోరణి మరియు నెట్వర్క్ను మెరుగుపడుతుందని, మా కళాశాలలో విద్యార్థులను విద్యా విషయాలలో ప్రోత్సహించడమే కాకుండా వివిధ కళాశాలల్లో జరిగే సహ-పాఠ్య మరియు పాఠ్యేతర కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. గెలిచిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించినందుకు విభాగాధిపతి డాక్టర్ ఎ.కె.నీరజా రాణిని, మరియు ఇతర విభాగ అధ్యాపకుల కృషిని ప్రిన్సిపాల్ అభినందించారు.

# దళిత జన భాంధవుడు దామోదరం సంజీవయ్య

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్):** దళిత జన బాంధవుడు దామోదరం సంజీవయ్య గారని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య గారి 104 వ జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. దామోదరం సంజీవయ్య నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగాను, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు , రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాడని ఆయన నీతి నిజాయితీకి కట్టుబడి పని చేశారని ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి కర్నూలు జిల్లాలో పుట్టడం మనందరికీ గర్వకారణమని సుధాకర్ బాబు కొనియాడారు. ముందుగా దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం ముందుగల దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కెకేసి చైర్మన్ యజాజ్ అహ్మద్, మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏవి సుజాత కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం ఈ లాజరస్ జి వెంకటస్వామి షేక్ మాలిక్ భాష అబ్దుల్ హై, ప్రతాప్, జయ కుమార్, డబ్ల్యు సత్యరాజు మొదలగువారు పాల్గొన్నారు.

# పారామెడికల్ నర్సింగ్ కాలేజీ యాజమాన్యాల ఫీజుల దోపిడిని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిది ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లావ్యాప్తంగా పారామెడికల్ , నర్సింగ్ కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ , కార్యాలయ ఏవో అరుణ కుమారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, యస్. షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్షులు అభి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా శ్రీనివాసులు, యస్. షాబీర్ భాష మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ యాజమాన్యాలు కన్వీనర్ కోట ద్వారా ఫీజు రియంబర్స్మెంట్ అర్హులైన విద్యార్థుల నుండి కూడా కోర్స్ ఫీజు కట్టాలని బలవంతం చేయడమే



కాకుండా కాలేజీ ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు కట్టడానికి అనుమతి ఇస్తామంటూ బలవంతంగా విద్యార్థుల నుండి కోర్స్ ఫీజు వసూలు చేస్తున్నారని ఇలాంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు పారామెడికల్, నర్సింగ్ కాలేజీలు ప్రభుత్వం నిర్ణయించిన ఎగ్జామ్ ఫీజు వందల్లో ఉంటే యాజమాన్యాలు వేళల్లో వసూలు చేస్తున్నాయి అన్నారు పరీక్షల ఫీజు ఎక్కువ వసూలు చేస్తున్న విషయం బయటికి రాకుండా ఉండేందుకు పరీక్షల ఫీజు ఆన్ లైన్ చెల్లింపులకు అనుమతి ఇవ్వకుండా కేవలం నగదు మాత్రమే చెల్లించాలని విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నారని ఆ ఆవేదన వ్యక్తం చేశారు కొంతమంది విద్యార్థులు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు తక్కువగా ఉందని యాజమాన్యాల నిలదీస్తే మా చేతిలో ఇంటర్నల్ మార్క్స్ ఉంటాయి అని సంగతి మర్చిపోవద్దని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కావున ఇలాంటి యాజమాన్యాల పైన సమగ్ర విచారణ జరిపించి ఎక్కువ ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు
నర్సింగ్ కాలేజీ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడతా ఉన్నారని వేలకు వేలు ఫీజులు చెల్లించినప్పటికీ వారికి సరైన మౌలిక వసతులు నాణ్యమైన ఆహారం అందించకుండా ఇష్టాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు ప్రవేట్ నర్సింగ్ హాస్టల్స్ లో సరైన భోజనాలు లేక విద్యార్థులు అవస్థలు పడడంతో పాటు వైద్య కోర్సులు చదివే విద్యార్థులు పేషెంట్లుగా మారుతున్నారని కావున ఇలాంటి యాజమాన్యాల పైన చర్యలు తీసుకొని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని వారి డిమాండ్ చేశారు పారామెడికల్ నర్సింగ్ కాలేజీ నిర్వహణపైన వైద్యాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ప్రవేట్ కాలేజీ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని కావున వైద్య విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ఎప్పటికప్పుడు పారామెడికల్, నర్సింగ్ కాలేజీ అక్రమాల పైన మౌలిక వసతుల పైన పర్యవేక్షించాలని లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర నెట్ బాల్ కు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలకు కర్నూల్ జిల్లా ఆర్ కొంతల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపికయ్యారు పాఠశాల లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం జరిగింది, ముఖ్య అతిథిగా పాఠశాల




ప్రధానోపాధ్యాయులు సావిత్రి పాల్గొని క్రీడాకారులను అభినందించారు , క్రీడాకారులు యేసు రాజు , మహేష్ లు కర్నూలు జిల్లా జూనియర్ నెట్ బాల్ బాలుర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు ఎంపికైన క్రీడాకారులు 15, 16 వ తారీకు రావులపాలెం లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు, తమ పాఠశాలలో క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నట్లు తెలిపారు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని అదేవిధంగా రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని కోరారు ఎందుకు నిరంతరం సాధన చేయడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు క్రీడల పట్ల విద్యార్థులను ఎంకరేజ్ చేస్తున్నటువంటి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ ను అభినందించారు

# రజక కార్పొరేషనకు 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ జిల్లా కార్యదర్శి సి గురుశేఖర్ డిమాండ్

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం సి ముక్కన్న అధ్యక్షతన వీరనారి ఐలమ్మ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ మాట్లాడుతూ రజక కార్పొరేషన్కు 2025- 26 ఆర్థిక బడ్జెట్లో రజక కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు కేటాయించాలని అదేవిధంగా బీసీల కొరకు 895 కోట్లు విడుదల చేశామని గొప్పగా చెబుతున్నటువంటి కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా లో నేటికీ కూడా బీసీలు 52 శాతం ఉన్నారు ఇప్పుడు కూడా 30 శాతం మంది వృత్తిపై ఆధారపడి జీవన కొనసాగించేటువంటి వృత్తిదారులు ఈ జిల్లాలో ఉన్నారు బీసీ కార్పొరేషన్ ద్వారా 1673




మందికి మాత్రమే రుణాలు ఇస్తామని బీసీ కార్పొరేషన్ అధికారులు వివిధ మండలాల కు టార్గెట్ ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉంది కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి వృత్తిదారులు ఆదుకోవాలని రజక సంక్షేమం కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి సంక్షేమం కొరకే నిధులను ఖర్చు పెట్టాలని వారు కోరారు. కావున లబ్ధిదారుల సంఖ్యను పెంచి వృత్తిదారులను ఆదుకోవాలని విశ్వకర్మ కౌశల్య యోజన పథకం ద్వారా నాలుగు నెలలు శిక్షణ పూర్తి చేసిన కూడా నేటి కూడా లబ్ధిదారుల అకౌంట్లో శిక్షణ పొందిన సందర్భంగా ఇస్తామన్న వేతనాన్ని నేటి కూడా జమ చేయలేదు కావున ప్రభుత్వం తక్షణమే విశ్వకర్మ కౌశల్య యోజన లబ్ధిదారుల అకౌంట్లో ఆర్థిక రుణాన్ని జమ చేయాలని లేనియెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శేషాద్రి రాముడు, శేఖర్ బాబు, పర్ల సుంకన్న, జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు సహకార దర్శి సి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తా

## మాజీ డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తానని గత వారం రోజులుగా జరుగుతున్న సంఘటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నన్ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుండి తొలగించిండం జరిగిందని. నేను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగిన పుటినుండి అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలు తూచా తప్పకుండా నియోజకవర్గ సమన్వయకర్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రతి కార్యక్రమాన్ని



విజయవంతం చేశానని. నాకు ఇన్ని రోజులుగా సహకరించిన అధిష్టానం పెద్దలకు నియోజకవర్గాల కోఆర్డినేటర్లకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు, శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మురళీకృష్ణ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# వైద్యుడు రోగుల ఎడల మానవత్వంతో

# వైద్య వృత్తిలో క్యారెక్టర్ ఎంతో ప్రాధాన్యత ఉండాలి

## -డాక్టర్ సి. ప్రభాకర్ రెడ్డి



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** ప్రతి వైద్యుడు రోగులు ఎడల మానవత్వంతో వ్యవహరించాలని వైద్య వృత్తిలో క్యారెక్టర్ కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ల కి ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమము లో కార్డియోథరాసిక్ విభాగాధిపతి డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వైద్య వృత్తిలో ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి వైద్యుడు ఏపీ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవాలని ప్రాక్టీస్ చేసే ప్రతి వైద్యుడు తన రిజిస్టర్ నంబర్, డిగ్రీ లను చేయాలని బోర్డు పై చూపాలని తన ప్రిస్క్రిప్షన్లో మందు యొక్క పేరును రాయాలని కంపెనీ పేరు కాదని తెలిపారు.. అత్యవసర పరిస్థితుల్లో ఏ రోగైనా తన వద్దకు వస్తే విధిగా వారికి సేవ చేయాలని తన విభాగం కాదని వెనక్కి పంపి రాదని ప్రథమిక చికిత్స చేసి నిర్దేశిత విభాగానికి పంపాలని తెలిపారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు రికార్డును కనీసం మూడు సంవత్సరాలు మెయింటైన్ చేయాలని రోగికి తన వైద్య సేవల రికార్డును పొందే హక్కు ఉంటుందని రోగి అడిగిన 72 గంటల లోపుల అతని రికార్డు తనకు ఇవ్వాల్సివుంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు విలువలతో కూడిన వైద్యం చేయాలని రోగులు ఎడల గౌరవభావం ఉండాలని అన్నారు. రోగులకు అందించిన వైద్య సేవలు విషయంలో ప్రతి సేవలు రికార్డు చేయడం ఎంతో అవసరమని అది అత్యవసర సమయాల్లో వైద్యులకి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు రోగికి సేవలు అందించే విషయం ప్రతిదీ తెలియచేయాలని అది వారి హక్కుని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగి బంధువులకు వాస్తవ విషయాలు తెలియజేయాలని వారి అనుమతితోనే తదుపరి చర్యలకు ముందుకు వెళ్లాలన్నారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ వైద్య సేవలో విలువలు చాలా ముఖ్యమని ప్రతి వైద్యుడు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

రిపబ్లిక్









# ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి

# దామోదరం సంజీవయ్య



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 14 :( రిపబ్లిక్ న్యూస్)** ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు.. సమాజానికి స్ఫూర్తిప్రదాత అయిన దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా దామోదరం సంజీవయ్య గారు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులు, మార్గదర్శి అని కలెక్టర్ పేర్కొన్నారు... దామోదరం సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు.. పుట్టిన 3 రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉండి చదువుకున్నారని, అప్పట్లో ఎలాంటి వసతులు లేనప్పటికీ ఉన్నత విద్య అభ్యసించారని కలెక్టర్ పేర్కొన్నారు..1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు మంత్రిగా, 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు మంత్రిగా ఉన్నారన్నారు.. పెద్దపాడు గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి ఎంతో కష్టపడి చదివి రెండు సార్లు మంత్రి అయ్యారంటే, ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని, పేదవారికి సాయం చేసే స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కార్మిక శాఖా మంత్రిగా పని చేసే సమయంలో బోనస్ లను ప్రకటించారని, వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు..వివిధ సంఘాల నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు..

కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి మన జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు పింఛన్లను కూడా అమలులోకి తీసుకొని వచ్చారని, భూమిలేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు కేటాయించారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో %+ఎవీజ% కి, %దీఎజూ% కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్య అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్నారు.. ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు లకు పెద్దపీట వేస్తామని ఎంపీ పేర్కొన్నారు .

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య మన కర్నూలు జిల్లా వాసి అవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.. వారు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు.. రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు , అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు అన్నారు.. అదే విధంగా కేంద్ర మంత్రి గా కూడా పని చేశారన్నారు... ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కొరకు ఎంతో కష్టపడ్డారని, ఎన్నో చట్టాలను కూడా తీసుకొచ్చారన్నారు.. కార్మికుల కొరకు బోనస్ తీసుకొచ్చారని, నిరుపేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంచారని ఎమ్మెల్యే కొనియాడారు..ఇరిగేషన్ కి సంబంధించి జిల్లాలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు గా పేరు పెట్టారన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు.. వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా తీసుకొని వచ్చారన్నారు... అటువంటి మహోనీయుడి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అనంతరం కీ.శే.దామోదరం సంజీవయ్య గారి అన్న కొడుకు దామోదరం రామకృష్ణ కి సన్మానం చేశారు... అదే విధంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలిచిన బహుమతులను అందజేశారు.. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి సమర్పించి, అనంతరం కలెక్టరేట్ నుండి సి -



క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.. కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ లారీ యూనియన్ కార్యాలయంలో

# 36వ జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు

## :- ఆర్టీవో భరత్ చవాన్

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరం కోడుమూరు రోడ్ లోని మినీ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవీంద్ర కుమార్, ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా 6 చక్రాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మాండం గౌడ్ హాజరయ్యాడు, అనంతరం ఆర్టీవో భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై లారీ మరియు మినీ లారీ వాహనాదారులకు, డ్రైవర్ల కు సూచనలను తెలియజేశారు. లారీ యజమానులకు డ్రైవర్లకు మరియు ఇతర వాహనాదారులకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమానికి హెల్మెట్ ధరించి వచ్చిన వారికి ఆర్టీవో బహుమతులు ఇచ్చారు. డ్రైవర్ అనే పదానికి అర్థాన్ని వివరిస్తూ డి, అంటే డిస్ప్లేన్ ( క్రమశిక్షణ ) ఆర్ అంటే రెస్పెక్ట్ ( గౌరవం ) ఐ అంటే ఇంటలిజెంట్, (తెలివైన ) వి అంటే విజన్ ( దృష్టి ) ఈ అంటే ఎఫిషియన్సీ ( సమర్థత ) ఆర్ అంటే రెస్పాన్సిబిలిటీ ( బాధ్యత ) అని డ్రైవర్ పదానికి చక్కగా వివరించారు. ప్రమాదాలపై నూతనంగా క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు లక్ష



రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఆర్టీవో తెలిపారు. డ్రైవర్లు భార్యా పిల్లలన్ని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు, ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించినప్పుడు డ్రైవర్లు వాహనం ఎక్కకూడదని డ్రైవర్లకు ఆర్టీవో తెలియజేశారు. భారీ వాహనాలను డ్రైవర్లు హైవే రోడ్డుపై నిలపరాదని తెలిపారు. భారీ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుకోవాలని ఆయన అన్నారు. హైవేపై భారీ వాహనాల వెనుక వస్తున్న చిన్న వాహనాదారులు ఆరన్ కొట్టినప్పుడు వారికి సైడ్ ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ నాగరాజ నాయక్ మాట్లాడుతూ ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 2023, 24 లోనే 18, వేల మందికి యాక్సిడెంట్ జరిగాయి, చాలామంది ఆక్సిడెంట్ బారినపడ్డారు దీంట్లో 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కర్నూలు జిల్లాలోనే 20, వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కర్నూలు జిల్లాలో మూడు రకాల రోడ్లు ఉంటాయి అవి ఏమిటంటే నేషనల్ హైవే స్టేట్ హైవే గ్రామీణ రోడ్లు ఉంటాయి, ఆక్సిడెంట్ అంటే ఒకటి రోడ్డు రెండు వాహనము మూడు మనుషులు, యాక్సిడెంట్ డ్రైవర్ పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి



తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత 0నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ మరియు సిక్స్ వీలర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, బ్రహ్మాండగౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్,, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు, లారీ అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు, మరియు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



**కర్నూలు ప్రతినిధిఫిబ్రవరి14(–రిపబ్లిక్ న్యూస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమైనవని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. క్రిష్ణ అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా, నగరపాలక కార్యాలయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, గణాంకాల అధికారి చుండి ప్రసాద్, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదు

## : ప్రజా పరిరక్షణ సమితి




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నాలుగో తరగతి ఉద్యోగుల సొసైటి మాజీ అధ్యక్షులు చేసిన అవినీతి అక్రమాలు సరిచేసేంత వరకు పోరాటం ఆపమని సొసైటి సభ్యులు, ప్రజాపరిరక్షణ సమితి నాయకులు తెలిపారు. నాలుగో తరగతి విశ్రాంత ఉద్యోగులు మీడియా సమావేశం నిర్వహించారు. సొసైటిలో అక్రమాలకు పాల్పడి ప్లాట్ లను అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. తప్పడు రిజిస్ట్రేషన్లు జరిగినందుకే ఉన్నతాధికారులు సొసైటిలో అక్రమాలు జరిగాయని నివేదికలు ఇచ్చి కమీటీని రద్దు చేసినట్లు వారు తెలిపారు. మాజీ అధ్యక్షుల అక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి సైతం వెళ్లడంతో సమగ్ర నివేదికలు సమర్పించాలని సీయంఓ కార్యాలయం కోరిందని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు డేవిడ్ తెలిపారు. కొందరు మాజీ అధ్యక్షులు వారి సొంత కుటుంబ సభ్యులకు ప్లాట్ లను రిజిస్ట్రేషన్ చేయించడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. భాదితుల కోసం పోరాటం చేస్తున్న తనపై తప్పుడు ఆరోపనలు చేయడం సరికాదన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగి తప్పు చేసిన వారికి శిక్ష పడేంత వరకు తమ పోరాటం ఆగదని వారు తెలిపారు.

# బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందవద్దు- రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## .బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టి.జి భరత్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్ ఫ్లూతో చనిపోయిన వాటిని సక్రమంగా పూడ్చిపెట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని మంత్రి చెప్పారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇక ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.



# ముఖ్యమంత్రికి బీసీ సమాఖ్య ధన్యవాదాలు

## -చింతలపల్లి



**నంద్యాల ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలైన మున్సిపల్ చైర్మన్ - కౌన్సిలర్, సర్పంచ్ -గ్రామ వార్డు మెంబర్, ఎమ్పీటీసీ- జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముగ్గురు సంతానం నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తొలిగించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర బి.సి సంఘాలు క్రతజ్ఞతలు తెలుపడమైనదని జిల్లా బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె సుధాకర రావ్ అన్నారు. ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేయాలని గతంలో వరుసగా కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలను గత 16 సంవత్సరాల నుండి బి.సి సమాఖ్య కోరుతుందని, ఇప్పటికైనా మా అభ్యర్థులకు ఇన్నేళ్ళ కు టిడిపి ప్రభుత్వంలో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంతోమంది ఔత్సాహికులు గత ఇరవై ఐదు ఏళ్ళుగా పోటీ నిలబడాలని వున్నను ముగ్గురు, నలుగురు, ఐదు, ఆరు మంది సంతానం వున్న కారణంగానే పోటీ చేయలేకపోయారని, ఈ నిబంధనలను ఎత్తివేసి మంచి పని చేసిందని, ఎవరైతే ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారో వారి హర్షాన్ని -అభినందనలను సీ.ఎం కి ఈ మెయిల్, ఫ్యాక్స్, ట్విట్టర్ లేదా పోస్ట్ లో ద్వారా పంపాలని చింతలపల్లె సూచించారు, గతంలో ఉన్నత, అత్యున్నత న్యాయస్థానాలను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని చింతలపల్లె సుధాకర రావ్ గుర్తు చేశారు.

### రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కొరకు

# రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోండి

## :-ముడియాల. వెంకటరమణారెడ్డి(మాజీ సైనికుడు ,సమాజ సేవకుడు)




**పాములపాడు ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్):-** కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కొరకు మీ గ్రామ రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని మాజీ సైనికుడు , సమాజ సేవకుడు ముడియాల.వెంకటరమణారెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని రైతులను కోరారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు %డ% సమాజ సేవకుడు ఏం. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యా నమోదు అని అన్నారు. ఈ గుర్తింపు సంఖ్య భూమిగల ప్రతి రైతుకు పీ.ఎం. కిసాన్ చెల్లింపులు చేయాలన్న, పెట్టుబడి సహాయం పొందాలన్న, పంటల బీమా రావాలన్న, రాయితీపై సూక్ష్మ పోషకాలు పొందాలంటే, అన్నదాత సుఖీభవ పథకం వర్తింపుకు, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పొందాలంటే, పంట రుణాలపై వడ్డీ రాయితీ రావాలంటే, సూక్ష్మ సేద్యంపై రాయితీ తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు రావాలంటే తప్పనిసరిగా ఈ 11 అంకెల (సెంట్రల్ ఐడి) గుర్తింపు సంఖ్య ఉండాలన్నారు. ఈ రైతు గుర్తింపు సంఖ్య కొరకు రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకు అయిన ఫోన్ నెంబర్ తో, ఈ పూర్తి వివరాలతో మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి, నమోదు చేసుకొని కార్డు పొందాలన్నారు. మరిన్ని వివరాలకు మీ గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి పొందవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్లోని రైతులందరికీ, భారత సైనికులు అందరికీ "జై కిసాన్- జై జవాన్" అని నినదించారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14(రిపబ్లిక్ న్యూస్)** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు మరియు లయన్స్ క్లబ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అధితిగా శాశ్వత లోక్ ఆదాలత్ చైర్మన్ వెంకట హరినాధ్ హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతూ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్యముతో పాటు జిల్లా లేబర్ కమీషనర్ వెంకటేశ్వర్లు సహకారముతో మార్కెటయార్డ్ కార్మికులకు -శ్రామ్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతున్నదని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరు కార్మికులు ఉపయోగించు కోవాలని కోరారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ విజయలక్ష్మి ,అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సాంబ శివ రావు,కిమ్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ రవీంద్ర, కార్డియాజిస్ట్ అరుణ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు భరోసా

**దొంగల ఆటకట్టించేందుకు ...**
**ఆధునిక సాంకేతికతో పోలీసింగ్**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత.**
**నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం.**
**డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం.**








**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శు క్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు , నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు.
ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. .విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు.
నేర పరిశోధనకు అనువుగా లైవ్‌స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.
ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్‌లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారన్నారు .ప్రస్తుతం వేల మంది వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు.
అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు.
నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా

# విద్యార్థుల జాతా గోడ పత్రికలు విడుదల










**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** శత వర్ధంతి కమిటీ అధ్యక్షులు రామశేషయ్య మాట్లాడుతూ మన దేశాన్ని అత్యంత నిరంకుశంగా 200 సంవత్సరాలకు పరిపాలించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దోపిడి వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకలించి వేయడానికి ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు పోరాడారని, అలాంటి వారిలో మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఒకరిని తెలిపారు. సీనియర్ అడ్వకేట్ ఓంకార్ మాట్లాడుతూ ఎంతో ధైర్య సాహసాలతో, రాజీలేని పోరాట మార్గంలో, సామాన్య ప్రజల పక్షాన నిలబడిన అల్లూరి సీతారామరాజు తన ప్రాణాలు సైతం నిర్భయంగా అర్పించారని తెలిపారు. అలాంటి అల్లూరి సీతారామరాజుని నేటి విద్యార్థి, యువతీ యువకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. AIDSO రాష్ట్ర అధ్యక్షులు వి. హరీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున జీవిస్తున్న ఆదివాసీల దుర్భర జీవితాన్ని చూసి చలించి పోయాడని, అత్యంత నికృష్ణ దోపిడీకి గురవుతూ నాగరికతకు, అభివృద్ధికి దూరంగా, సమాజ ప్రధాన జీవన ప్రవాహానికి వెలుపల జీవించే గిరిజనులందరినీ ఐక్యం చేశారని, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించి, పోరాట యోధులుగా తయారు చేశారని గుర్తు చేశారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో విద్య పచ్చి వ్యాపారంగా మారడం వలన విద్యార్థులు వేలు, లక్షల్లో ఫీజులు కట్టవలసి వస్తోంది. మార్కులు, ర్యాంకులకై విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోందని అన్నారు. ఫలితంగా విద్యార్థులు మానసికంగా కృంగిపోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం వంటి సంఘటనలు ఎక్కువయ్యాయని వాపోయారు. దీనికితోడు సినిమాల్లోనూ, మీడియాలోనూ మితి మీరిన అసభ్యత, హింస, పోర్న్ వెబ్ సైట్లు విద్యార్థుల ఆలోచనలను పక్కమార్గం పట్టించి చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులపై అఘాయిత్యాలకు, అత్యాచారాలకు పాల్పడేట్లు ప్రేరేపిస్తున్నాయని, ఇక విచ్చలవిడిగా దొరుకుతున్న లిక్కర్, డ్రగ్స్ వలన విద్యార్థుల హంతకులుగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి భయంకర పరిస్థితులలో విద్యను, సంస్కృతిని, మానవ విలువలను కాపాడడానికి AIDSO కృషి చేస్తూ, విద్యార్థులలో సామాజిక బాధ్యతా స్పృహను పెంపొందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం అల్లూరి శత వర్ధంతి ఉత్సవాల సందర్భంగా 2025 ఫిబ్రవరి 22, 23 తేదీలలో విశాఖపట్నం నుంచి కృష్ణదేవి పేట వరకు విద్యార్థుల జాతానులి నిర్వహిస్తుందని, వందలాదిగా విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు..కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు హేమంత్ గారు, సత్యనారాయణ AIDSO నగర కన్వీనర్ మల్లేష్, గోపిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

## సంజీవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తాం.. ఎం.పి బస్తిపాటి నాగరాజు









కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తామని ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు... నగరంలోని నంద్యాల చెక్ పోస్టు సర్కిల్ లో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే. దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు..ఈ సంధర్భంగా ఎం.పి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి రాష్ట్రంలో నే తొలి దళిత ముఖ్యమంత్రి గా పదవి చేపట్టి జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు... గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు వృధ్యాప పింఛన్లను అమలులోకి తీసుకురవడంతో పాటు , భూమిలేని పేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణీ చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు....ఇక తన హయాంలోనే ఏ.సి.బి ని ప్రారంభించడంతో పాటు, ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో జి.హెచ్.ఎం.సి కి, బి.హెచ్.ఈ.ఎల్ కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్యనేనన్నారు.. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్న ఎం.పి నాగరాజు... సంజీవయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.. అంతకుముందు పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరితతో కలిసి ఎం.పి బస్తిపాటి నాగరాజు దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి ఆలయంకు చెందిన 14దుకాణాలు బహిరంగ వేలం





**గుర్ రెడ్డి,కల్లూరు కార్య నిర్వాహధికారి,**

**కల్లూరు : ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరం,కల్లూరులోని చౌడేశ్వరి ఆలయంకు చెందిన 14దుకాణాలు శుక్రవారం నాల్గవ పట్టణ పోలీసుల సహకారంతో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవాదాయ శాఖ కల్లూరు కార్య నిర్వాహధికారి పేర్కొన్నారు.ఈ మేరకు వారు వివరాలు వెల్లడించారు.బహిరంగ వేలంలో దాదాపు 17మంది పాల్గొన్నారని అన్నారు.వేలంలో పాల్గొనేందుకు ప్రతి వ్యక్తి నుండి రూ. 25వేలు డిపాజిట్ గా చెల్లించాలి.ప్రతినెల అద్దెరూపంలో రూ.7వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.వేలంలో పాల్గొన్న వారిలో...జయలక్ష్మి,కె.ఈశ్వరయ్య,సాన శ్రీనివాసులు,లక్ష్మన్న,డి.కార్తీక్ రావు,సాన రమేష్,సాన సురేంద్ర,టి.సుబ్రహ్మణ్యం, మల్లికార్జున,సాన రాజ్ కుమార్, బి.శ్రీనివాసులు,శివరామ కృష్ణయ్య,పి.వెంకటరమణ,పృద్వి రాజ్ లు పాల్గొని దుకాణాలు దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.

### ఎస్ సిలు వేలంలో పాల్గొనరాదు. వెంకటేశ్వర్లు,ఆలయ చైర్మన్

దుకాణాలు వేలం సందర్భంగా వేలంలో ఎస్ సిలు పాల్గొనరాదని ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు చేసిన వ్యాక్యలపై దళితులు పూర్తి స్థాయిలో అగ్రహం చెంది, వాగ్వివాదానికి దిగారు.ఈ నేపథ్యంలో ఘర్షణ వాతావరణం నెలకొంది.దీంతో గ్రామపెద్దలు జోక్యం చేసుకొని ఇరువురిని సర్దిచెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాష్యం విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** జేఈఈ మెయిన్స్ లో బాష్యం కళాశాల విద్యార్థి సత్తా చాటారు. బాష్యం కళాశాల గుంటూరు లో చదివిన మనోజ్ఞ గుత్తికొండ 2025 జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో వంద శాతం పరిసెంటేజ్ తో ఆల్ ఇండియా టాపర్ గా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వందశాతం మార్కులు సాధించిన ఏకైక విద్యార్థిగా సాయి మనోజ్ఞ ఘనత సాదించింది. దీంతో కర్నూలు లోని బాలాజీ నగర్ బాష్యం స్కూలు ఆధ్వర్యంలో సాయి మనోజ్ఞ ఫ్లెక్సీతో ర్యాలీ చేశారు.బాష్యం జడ్.ఈ.ఓ అనిల్ ఆదేశాల మేరకు ఈర్యాలిని నిర్వహించారు. నేటి విద్యార్థులు సాయి మనోజ్ఞ ను ఆదర్శంగా తీసుకోవాలని బాష్యం స్కులు ప్రిన్సిపాల్ కుసుమ తెలిపారు. తమ కళాశాల విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటినందుకు గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ మాస్టర్ సఖ్యత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం దామోదర సంజీవయ్య

## - ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి



**దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం**

**బండి ఆత్మకూర్, ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) :-** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దళిత బాంధవుడు స్వర్గీయ దామోదర సంజీవయ్య నీతికి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి మచ్చలేని మహారాజుగా రాజకీయాల్లో వెలుగుందారని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రెసిడెంట్, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక పదవులు పొందిన దళిత తొలి ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన ఆయన జీవితం ఒక ఆదర్శప్రాయమని ఆయన కొనియాడారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్గీయ దామోదర సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అట్టడుగు వర్గంలో పుట్టిన ఆయన భారతదేశ అత్యున్నత పదవులు పొందడం ఆయన నిజాయితీకి నిలువుటదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి దస్తగిరి, సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# యూరియా కొరత..

## చిన్నదేవలాపురంలో గొడవ -ఐదుగురిపై కేసు నమోదు

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్):- యూరియా కొరత చివరకు చిన్నదేవలాపురం గ్రామంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగి కేసులు నమోదు చేయించుకున్న పరిస్థితి తీసుకు వచ్చింది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం స్థానిక రైతు భరోసా కేంద్రానికి యూరియా రావడంతో రైతులు యూరియా తెచ్చుకోనికి అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో యూరియా పంపిణీ సమయంలో గ్రామానికి చెందిన చిన్న పుల్లయ్య అనే వ్యక్తి నేను పొలం ఎక్కువ సాగు చేశాను.. నాకు 50 బస్తాల యూరియా ఇవ్వాలని అడగడంతో అక్కడే ఉన్న శివయ్య కొడుకు మనిషికి ఆరు బస్తాల యూరియా మాత్రమే కదా ఇచ్చేది నీకెందుకు 50 బస్తాల ఇస్తారని ప్రశ్నించారన్నారు. ఈ విషయంలో ఇద్దరి మధ్య మాట పెరిగి గొడవ జరిగిందన్నారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న రైతులు వారికి సర్ది చెప్పారని తెలిపారు.కానీ వారు అక్కడితో ఆగకుండా అదే రోజు రాత్రి చిన్న పుల్లయ్య, ఆయన సోదరుడు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి శివయ్య ఇంటి వద్దకు వెళ్లి కట్టెలతో దాడి చేశారని చెప్పారు. ఈ దాడిలో శివయ్యకు రక్తపు గాయాలయ్యాయనీ తెలిపారు. దీంతో శివయ్య ఫిర్యాదు మేరకు చిన్న పుల్లయ్యతో పాటు మరో నలుగురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇది ఇలా ఉండగా టీడీపీ నాయకులు తనను వేధింపులకు గురి చేస్తున్నారని వారి వేధింపులు తాళలేక తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు చిన్న పుల్లయ్య సెల్ఫీ వీడియో పోస్ట్ చేశారు. తాను వైసీపీలో చేరానన్న కారణంతో తనపై వారు వేధింపులకు పాల్పడుతున్నారంటూ శివమాలలో ఉన్న ఆయన పురుగుల మందు సేవిస్తూ వీడియో పోస్ట్ చేశారు. పుల్లయ్య ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.

# అంగన్వాడి సెంటర్ కి ప్లేట్స్, గ్లాసులు బహుకరించిన లెక్చరర్



నందికొట్కూరు , ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్) : నందికొట్కూరు అంగన్ వాడి కేంద్రం 20 కి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ సురేష్ ప్లేట్లు , గ్లాసులను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా లెక్చరర్ సురేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బి వెంకటమ్మ, టీడీపీ నాయకులు నిమ్మకాయల మోహన్, అడివప్ప, తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, ప్రేమ్ లాల్, చిన్న వంశీ, గుండెపోగు ప్రకాశం, ఆయా నాగేశ్వరమ్మా తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు బస్టాండ్ లో కేజీ రోడ్డు మీదికి వచ్చిన వ్యాపార సముదాయం

# ప్రభుత్వ అధికారుల సమక్షంలో తొలగింపు.



పాములపాడు ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు బస్టాండ్ లో కేజీ రోడ్డుపై ఉన్న వ్యాపార సముదాయాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీడీవో యన్.చంద్రశేఖర్, తహసిల్దార్- జి.సుభద్రమ్మ ల సమక్షంలో జెసిబి సహకారంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్, తహసిల్దార్- జి. సుభద్రమ్మ లు మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు లో కే.జీ.రోడ్డుపైకి, మెయిన్ రోడ్లపైకి వ్యాపార సముదాయాలు, తోపుడు బండ్లు,వాహనాలు పోటాపోటీగా రావడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనుక వీరందరికీ స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నోటీసులు పంపించామన్నారు. దీని కారణంగా వ్యాపారస్తులు రేకుల షెడ్లు, బంకులు వెనక్కి పెట్టుకోవడం జరిగిందన్నారు. మిగతా కట్టడాలను జెసిబి సహాయంతో తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. రోడ్డుకి ఇరువైపులా తొలగించిన స్థలంలో గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు, సర్పంచ్ కుమారుడు ఏం.రాజశేఖర్ ల ఆధ్వర్యంలో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఈఓఆర్డి- రాములు నాయక్, వీఆర్వో శివన్న, పోలీస్ కానిస్టేబుల్ ఏ.ఖాజా, టావేశ్వరుడు, విలేజ్ సర్వేయర్ పక్కిరయ్య, ఉప సర్పంచ్- జీవన్ రెడ్డి, స్వచ్ఛభారత్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఉపాధి హామీ పథకం పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## - బి గిడ్డయ్య




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిచేసిన కార్మికులకి వెంటనే వేతనాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య డిమాండ్ చేశారు శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు జిల్లా అయిన కర్నూలు జిల్లాలో వ్యవసాయ కూలీలు ఉపాధి లేక వలసలు వెళ్తున్నారని వలసల నివారణ కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్నామని ప్రభుత్వం ఆర్భాటంగా గొప్పలు చెబుతుంది తప్ప ఈ పథకం కింద పనిచేసిన కార్మికులకి గత ఆరు వారాలుగా కూలీలు రాగా అనేక అవస్థలు పడతా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

ప్రతి సంవత్సరం జనవరి నెల నుండే జిల్లాలోని అనేక గ్రామాలు ఉపాధి కోసం వలసలు వెళ్తా ఉంటారని ఈ వలసల వలన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా గ్రామాలకు ఖాళీ అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వలసల నివారణ కోసం చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి కేవలం కంటి తుడుపు చర్యగా ఉపాధి పని కల్పించారు తప్ప 45 రోజులుగా పనిచేస్తున్న కూలీలకి వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు జిల్లావ్యాప్తంగా 22 కోట్ల బకాయిలు ఉన్నట్టు ఉపాధి హామీ పథకం జిల్లా అధికారులే లెక్కలు చెబుతా ఉంటే ప్రజా ప్రతినిధులు, జిల్లా జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారుల స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారి హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర నాయకులు సురేంద్ర, శివ, శ్రీనివాసులు బద్రి, కళాకార్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను ప్రారంభించిన టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్




**నంద్యాల ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) :** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని 104 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . అందులో 52 మంది ఉద్యోగ అర్హత సాధించారన్నారు . అలాగే నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శశికళ , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి , షేక్ మున్న మరియు ఎస్ఈఈడిఎపి సిబ్బంది పాల్గొనడం జరిగింది

# వంశీ చరిత్ర మొత్తం అరాచకమే

## మాజీమంత్రి జవహర్ విమర్శలు



అమరావతి,ఫిబ్రవరి 14 (రిపబ్లిక్ న్యూస్) : వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీమంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికాడని అన్నారు. తన అహంకార ప్రదర్శనకు ఎస్సీ యువకుడిని తక్కువ చులకన చేయాలనుకున్నారని చెప్పారు. వంశీ లాంటి దుర్మార్గులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. వంశీ లాంటి వారు జైల్లో ఉంటేనే సమాజానికి మంచిదని జవహర్ తెలిపారు.

# 24న 'హరిహర వీరమల్లు' నుంచి 'కొల్లగొట్టిందిరో' సాంగ్ రిలీజ్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి ప్రేమికుల రోజు సందర్భంగా బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా సెకండ్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించారు. 'కొల్లగొట్టిందిరో' అంటూ సాగే... రొమాంటిక్ సాంగ్ ను ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు హీరోహీరోయిన్లు పవన్ కల్యాణ్, నిధి అగర్వాల్ లతో కూడిన రొమాంటిక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో నిధి అగర్వాల్ ను పవన్ పొగుడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. పవన్ వాలంటైన్స్ డే ట్రీట్ ఇచ్చారంటూ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా, హరిహర వీరమల్లు చిత్రం పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి ఈ చిత్ర సగభాగానికి పైగా దర్శకత్వం వహించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగానికి నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ స్వరకర్త కీరవాణి బాణీలు అందిస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

# ఆ వాలెంటైన్స్ డేను ఎప్పటికీ మర్చిపోలేను

: రకుల్



టాలీవుడ్ లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసింది. రకుల్ చివరిగా ఇండియన్2 సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆ మూవీలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర చేసిన రకుల్ ప్రస్తుతం తన భర్త నిర్మాణంలో ఓ సినిమాలో నటిస్తోంది. రకుల్ బాలీవుడ్ యాక్టర్ కం ప్రొడ్యూసర్ జాకీ భగ్నానీని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. 2021 నుంచి ప్రేమలో ఉన్న రకుల్, జాకీ గతేడాది ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. తన లైఫ్ లో వాలెంటైన్స్ డే ను మరిచిపోలేనని చెప్తోంది రకుల్ ప్రీత్ సింగ్. 2022లో వచ్చిన కఠ్ పుతలీ సినిమా టైమ్ నుంచి జాకీకి తనకు ప్రేమ మొదలైందని రకుల్ వెల్లడించింది. ఆ ఇయర్ లోనే తామిద్దరూ కలిసి మొదటి వాలెంటైన్స్ డే జరుపుకున్నట్టు తెలిపింది రకుల్. ఓ హొటోల్లోని గ్రీన్ హౌస్ ఏరియాలో జాకీ క్యాండిల్ లైట్ డిన్నర్ అరేంజ్ చేసి ఓ వైపు గిటారిస్టుల పాటలు వింటుండగా, తన కోసం గులాబీ పూలు, బొకేలు తెచ్చి సర్‌ప్రైజ్ చేశాడని, ఆ వాలెంటైన్స్ డే తనకెప్పటికీ గుర్తుండిపోతుందని రకుల్ తెలిపింది. జాకీ లాంటి భర్త రావడం తన అదృష్టమని, ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉంటాయని, తాను చాలా హైపర్ అని, జాకీ కూల్ అని అందుకే లైఫ్ చాలా బ్యాలెన్స్ గా ఉందని చెప్తున్న రకుల్, ఏ విషయం గురించైనా తామిద్దరం కలిసి ఓపెన్ గా మాట్లాడుకుంటామని, ఒకరినొకరం సపోర్ట్ చేసుకుంటామని, పెళ్లికి ముందు తామెలా ఉన్నామో ఇప్పటికీ అంతే ఉన్నామని చెప్పుకొచ్చింది. భార్యాభర్తల మధ్య స్ట్రాంగ్ రిలేషన్ ఉండాలంటే దానికి నమ్మకం ఎంతో ముఖ్యమని, ఒకరినొకరు పూర్తిగా నమ్మాలని, ఆ నమ్మకమే బంధాన్ని మరింత స్ట్రాంగ్ గా చేస్తుందని చెప్తున్న రకుల్, పార్టనర్‌లో మంచి ఫ్రెండ్ ను చూసుకుంటే ఆ బంధం ఎప్పుడూ బలంగా ఉంటుందని, జీవితం హ్యాపీగా ముందుకెళ్లాలంటే నమ్మకం, స్నేహం, విశ్వాసం ఎంతో ముఖ్యమని చెప్పింది. ఇక పెళ్లి తర్వాత జీవితం గురించి చెప్తూ తన జీవితం పెళ్లయ్యాక మరింత బెటర్ అయిందని, అన్నీ అర్థం చేసుకునే జీవిత భాగస్వామి దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని రకుల్ తెలిపింది.

# మళ్లీ మాలీవుడ్ లో కళావతి!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి మాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్ కి కూడా వెళ్లింది. ప్రస్తుతం అక్కడా సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. ఒకానొక దశలో తెలుగులో అవకాశాలకు దూరమవుతోంది అనుకుంటోన్న సమయంలో సిస్టర్ రోల్స్, గెస్ట్ రోల్స్ కి సైతం సై అని మళ్లీ హీరోయిన్ గా ఫాంలోకి వచ్చింది. అప్పటి నుంచి కీర్తి కెరీర్ మరింత బిజీగా మారింది. ఈ క్రమంలో అమ్మడు సొంత భాష మాలీవుడ్ కి మాత్రం దూరమైంది. టాలీవుడ్ లో సినిమాలు చేసినా పేర్లలల్ గా అప్పుడప్పుడు మాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది కొంత కాలం. అయితే తర్వాత కాలంలో మాలీవుడ్ లో సినిమాలు తగ్గించింది. అమ్మడు అక్కడ సినిమాలు చేసి మూడేళ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కళావతి అక్కడ కొత్త ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. ఈ విషయాన్ని నటుడు ఆంటోనీ థామస్ రివీల్ చేసాడు. ప్రస్తుతం ఆంటోని కొన్ని సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్నానని, ఈ సినిమాల తర్వాత కీర్తి తో ఓ సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నాడు. ఇప్పటికే కీర్తి సురేష్ టివినో థామస్ సరసన %-%వాషీ%-% అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. మళ్లీ ఇప్పుడు అదే హీరోతో సొంత భాషలో కంబ్యాక్ అవుతోంది. ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళ్ లో ఓ చిత్రం, హిందీలో ఓ చిత్రంలో నటిస్తోంది. తెలుగులో అవకాశాలు వస్తున్నా? ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమ్మడు గ్లామర్ గేట్లు కూడా ఎత్తేసిన నేపథ్యంలో ఛాన్సులొస్తున్నాయి. కానీ కంగారు పడకుండా కమిట్ అవుతుంది. %-%అక్కా%-% అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి నటిస్తోన్న సంగతి తెలిసిందే.

# నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది: మంచు మనోజ్



'జగన్నాథ్' అనే మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కి హాజరైన సందర్భంగా హీరో మంచు మనోజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంతమంది నాపై బురద చల్లాలని చూసినా, ఆ నాలుగు గోడల మధ్యకు రానీయకపోయినా మీ గుండెల్లో నుంచి మాత్రం నన్ను తీయలేరు. అభిమానులే నా దేవుళ్లు, నా కుటుంబం, నాకన్నీ. నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది. నన్ను ఏం చేయాలన్నా అది ఫ్యాన్స్ వల్లే అవుతుంది. న్యాయం కోసం నిలబడ్డానంటే అది జరిగే వరకూ నేను ఎంత దూరమైనా వెళతాను" అని మనోజ్ అన్నారు. ఇక ఈ రోజుల్లో సినిమా తీయడం అనేది తేలికైన విషయం కాదన్నారు. రూ.కోటితో తీసినంత మాత్రాన చిన్న సినిమా కాదు, రూ. వేల కోట్లతో తీస్తే.. పెద్ద సినిమా అయిపోదన్నారు. సినిమా అంటే సినిమానే అని, బాగుందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. సినిమా గొప్పది కాబట్టే తాను తల్లితో పోలుస్తుంటానని మనోజ్ చెప్పుకొచ్చారు.

# టాలీవుడ్ పై రణబీర్ ఫోకస్..



బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ కూడా ఈ మధ్య తెలుగు ప్రేక్షకులకు బాగానే దగ్గరవుతున్నాడు. 'బ్రహ్మాస్త్రం' సినిమా ద్వారా టాలీవుడ్ ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకున్నారు. అప్పట్లో చేసిన తెలుగు ప్రమోషన్స్‌లో చూపిన ఎఫర్ట్, మన హీరోలపై చూపించిన గౌరవం, ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. బాలీవుడ్ హీరో అయినా తెలుగు ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ కావడం రణబీర్ ప్రత్యేకత. ఇప్పుడు ఆ బాండింగ్ ను మరింత పెంచడానికి రణబీర్ కపూర్ మరో క్రేజీ ప్లాన్ వేశారట. టాలీవుడ్ జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యత పొందుతోన్న విషయం తెలిసిందే. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకుల సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టిస్తున్నాయి. బాలీవుడ్ సహా ఇతర భాషల స్టార్ హీరోలు టాలీవుడ్‌కు మక్కువ చూపడం పెరిగింది. ఇప్పటికే దుల్కర్, శివకార్తికేయన్, ధనుష్ లాంటి స్టార్ హీరోలు డైరెక్ట్ తెలుగు దర్శకులతో వర్క్ చేస్తుండడం విశేషం. ఈ ట్రెండ్‌లో ఇప్పుడు రణబీర్ కపూర్ కూడా తెలుగులో స్ట్రెయిట్ మూవీ చేయాలని ఆసక్తి చూపుతున్నట్లు ఫిల్మ్ నగర్‌లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రణబీర్ కపూర్ తన తదుపరి సినిమా కోసం ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు టాక్. రణబీర్ కపూర్ ఇటీవల 'యానిమల్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను శభాష్ అనిపించుకున్నారు. ఆ సినిమాలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రణబీర్‌ను ఎవరూ ఊహించని విధంగా న్యూ అవతార్‌లో చూపించారు. ఈ సినిమా రూ.700 కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ కాంబినేషన్ సక్సెస్ తర్వాత రణబీర్ తెలుగులో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారట. ఈ సినిమా కోసం రణబీర్ కపూర్ ఓ టాప్ తెలుగు దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు సమాచారం. ఆ దర్శకుడి పేరు ఏంటనే విషయంలో ఇంకా సరైన క్లారిటీ అయితే లేదు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందించబోతున్నట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇది రణబీర్‌కు టాలీవుడ్‌లో స్ట్రెయిట్ ఎంట్రీ ఇవ్వడమే కాదు, తెలుగులో ఆయనకున్న ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచే చాన్స్ అని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సలార్ 2 మరింత లేట్..!




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్.%ఇక నెక్స్ట్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

## పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యలపై

# పోలీస్ సంక్షేమ దివాస్ నిర్వహణ

### నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా







**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేశారు.

## క్రాంతి దివ్యాంగుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ.






పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో

**వెలుగోడు ఫిబ్రవరి 14 రిపబ్లిక్ న్యూస్:**
వెలుగోడు పట్టణ క్రాంతి దివ్యాంగుల పాఠశాలను శుక్రవారం ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ అధికారి నాగజ్యోతి తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల రిజిస్టర్ పుస్తకాన్ని , హాస్టల్ కు సంబంధించిన జమా ఖర్చుల బుక్స్ ను , పాఠశాలలోని ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి క్లాస్ కు వెళ్లి విద్యార్థులకు సంబంధించిన విజ్ఞానాన్ని పరిశీలించారు. దివ్యాంగులు సకలాంగుల వలె అన్నింట్లోనూ ముందుండాలని, అధైర్య పడకుండా ప్రతి ఒక్కరు విజ్ఞాన సమపార్జనను అందుకొని అత్యున్నత స్థానాన్ని పొందాలని ఆర్డిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ , మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ , మైనార్టీ సంక్షేమ శాఖ ఏడి ఫాతిమా, పాఠశాల సెక్రటరీ జాకీర్ హుస్సేన్ , వీఆర్వో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

**పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య**

**దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**









**నంద్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 14, రిపబ్లిక్ న్యూస్ :-** పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాసన్న, రమేష్ నాయక్, బాల నాగన్న, మురళి దళిత సంఘాల నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్, సతీష్ కుమార్, దండు వీరయ్య, చిటికెల సలోమి, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి దేశ భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో సేకరించిన భూములు పేద రైతుల సాగు కోసం మాత్రమే ఇచ్చామని క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అవకాశం లేదని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లే చూడాలని సంఘాల నాయకులను కలెక్టర్ కోరారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్ట పరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గురించి అనే విషయాలు వెల్లడించి భావితరానికి గుర్తు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ - కంటి చూపు మెరుగుపరుచుకోండి - జిల్లా కలెక్టర్**







**నంద్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 14, రిపబ్లిక్ న్యూస్ :-** కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం క్రాంతి నగర్ లోని ఏపీ మోడల్ స్కూల్ లో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డా. మాధవీలత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సిసీలియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో 3961 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు టాబ్ లు, సెల్ ఫోన్లు వినియోగించి కంటి చూపుకు దూరమవుతున్నారని ఆటపాటలు చదువు మీద ఏకాగ్రత ఉంచి చూపును సంరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అదే రీతిలో పిన్నవయసులోనే చూపు మందగించిన విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం బాధాకరంగా కూడ ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల 60 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తోందన్నారు. దాదాపు 90 వేల మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్ట్ సూచించారని, ఆ మేరకు ప్రభుత్వం 2.5 కోట్లు ఖర్చుపెట్టి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తమ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకునేందుకు విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఏ విటమిన్ గల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు, పండ్లు, చేపలు సేవించాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్ లో కంటి సమస్యలు ఉన్న 44 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కంటి అద్దాలు లేకుండా ఏ విధంగా ఉండగలమో అన్న ఆలోచన ప్రతి విద్యార్థికి రావాలన్నారు. కంటి చూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైన్స్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని ఆచరించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించుకొని అన్ని పోటీ పరీక్షల్లో భాగస్వాములు అయితేనే జీవితంలో రాణించగలుగుతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చదువు పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ హితవు పలికారు.

# దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అడుగుజాడల్లో నడుద్దాం

## : తహశీల్దార్ శ్రీనివాసులు






నందికొట్కూరు, ఫిబ్రవరి 14, (రిపబ్లిక్ న్యూస్) : రాష్ట్రంలో అగ్రవర్ణాల కూడా అభిమానించే విధంగా మార్చుకున్న నాయకుడు, రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా నిలిచిపోయిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో దివంగత ముఖ్యమంత్రి, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అగ్రవర్ణాల నాయకులను కూడా రాజకీయంగా ఎదిగేలా చేసి వారు కూడా అభిమానించే నేతగా మలుచుకున్న నాయకుడు దామోదరం సంజీవయ్య అని పేర్కొన్నారు. 1955 లో దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి గా పని చేశారన్నారు. ఈయన రాష్ట్రంలో దళితులకు భూమి పంపిణీ పథకానికి ఆయన శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు హాస్టల్స్, కార్పోరేషన్ లను ఏర్పాటు చేశారన్నారు. నేడు ఆయన చేసిన కృషి వల్లనే ఎస్సిలను సమాజంలో ఎదిగేలా చేశారన్నారు. సమర్ధత, నిజాయితీ, ఇతరులపట్ల చూపించిన నాయకుడు ఆయనే అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని దళితుల అభివృద్ధి కి పాటుపడాలన్నారు. నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం, అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తోళ్ల పల్లి రవి, దేవి శ్రీ ప్రసాద్, నాయకులు రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ , రాజు, జయరాముడు, బండి జయరాజ్, తమ్మడపల్లి ఏసేపు, తమ్మడపల్లి విక్టర్, అశోక రత్నం, లాలూ రవిశంకర్ వరప్రసాద్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ నేత షకీల్ అహ్మద్, అడ్వకేట్ బర్న బస్, డా వనజ, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లకు చర్యలు

**విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత ఏర్పాట్లపై మార్గదర్శకాలు**

**రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి ఫిబ్రవరి 14( రిపబ్లిక్ న్యూస్) :**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు ఉపవాస దీక్షలకు, ప్రార్ధనలకు సంబంధించి మసీదులు, ఈద్గాలు, తదితర ముస్లిం ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. అమరావతిలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు,వక్ఫ్ బోర్డు, అన్ని ప్రభుత్వ శాఖల విభాగాల అధిపతులకు జారీ చేయబడిన మార్గదర్శకాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రంజాన్ మాసంలో ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మార్చి 2వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం ఒక గంట ముందుగానే మతపరమైన ఆచారాలను నిర్వహించుకోవడం కోసం బయటకు వెళ్లేందుకు సడలింపు ఉత్తర్వును అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం, భద్రతా చర్యలలో భాగంగా పురపాలక శాఖ, పంచాయతీరాజ్ శాఖ విభాగాలు సంయుక్తంగా ఆరోగ్య జాగ్రత్తలు అమలు చేయాలని, పారిశుద్ధ్యం, భద్రతా ప్రమాణాలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. మసీదులు, ఈద్గాలు, ముస్లింలు నివసించే ప్రాంతాలలో నిరంతరాయంగా మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేటట్టుగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. రంజాన్ సందర్భంగా నెల రోజుల వ్యవధిలో జరిగే శుభరాత్రులు, సహేరీ సమయాలలో దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హెూటళ్లను తెరిచి ఉంచేందుకు అనువుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాల స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏర్పాట్ల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మసీదులో ఏర్పాట్లకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మార్గదర్శకాలను ప్రభుత్వం తరఫున పంపించడం జరిగిందని, రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిమ్ సమాజానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి ఫరూక్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com